

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం, 30 ఆగస్టు 2025

8 పేజీలు


## సదరం కోసం

# దివ్యాంగుల సతమతం

- ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలనడంతో సవా లక్ష కష్టాలు
- పింఛన్ వస్తుందో రాదో అనే ఆందోళనలో ఆయా కుటుంబాలు





**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్యబ్యూరో :** సదరం సర్టిఫికెట్ల కోసం దివ్యాంగులకు మళ్లీ అగ్నిపరీక్ష ఎదురయింది. పింఛన్ దారులలో నకిలీలు ఏరి వేత కోసం మళ్లీ పరీక్షలు చేసి అర్హులను ఎంపిక చేయడం కోసం ప్రభుత్వం చేస్తున్న కసరత్తు దివ్యాంగులకు తీవ్ర సంకటంగా మారింది. పరీక్షల కోసం సమీపంలోని ప్రభుత్వఆసుపత్రుల వద్దకు కాకుండా, అందరిని ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి రమ్మనడంతో దివ్యాంగులు పడే కష్టాలు చెప్పనలవి కాదు. కిటకిటలాడే ఆర్టీసీ బస్సులు ఎక్కి, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో, కొత్త బస్టాండ్‌లో, మరికొందరు పాత బస్టాండ్లో దిగి,కుటుంబసభ్యుల సాయంతో, ఆటోలు ఎక్కి ఆసుపత్రికి రావడానికి నానా తంటాలు పడుతున్నారు. పింఛన్ దారులను తనిఖీ చేయడానికి ప్రభుత్వం ఇతర జిల్లాల నుండి వచ్చిన వైద్యులతో గతంలో పరీక్షల నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేశారు. ఇప్పుడుమళ్లీ అందులోనూ అనర్హులు కొందరు ఉన్నారంటూ మరోసారి పరీక్షలకు సిద్ధంచేయడంతో అసలు కష్టాలుఆరంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన దివ్యాంగులతో శుక్రవారం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి కిటకిటలాడింది. ఎటు చూసినా నడవలేని వారు, కుటుంబసభ్యులసాయంతో కొందరు ,కర్ర సాయంతో,చెక్క రిక్షాల మీద,మూడు చక్రాల సైకిళ్లతోమరి కొందరు అటు ఇటు తిరగలేకసత మతమయ్యారు .సమీప ప్రాంతాల్లోని ప్రభుత్వా సుపత్రుల్లో సదరం పరీక్షలు

- తరువాయి 2లో..

## బాలిక అత్యాచారం కేసులో ముద్దాయికి 20ఏళ్ల జైలు శిక్ష

- రూ.5 వేల జరిమానా - రూ.50వేల పరిహారం - న్యాయమూర్తి ఆదేశం

2లో..

## 108 వాహనాలు

# అత్యవసర సేవలందించాలి

- కొత్త వాహనాలు కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- ప్రభుత్వ వైద్యకళాశాల విద్యార్థినీ,విద్యార్థులకు వసతులు కల్పించాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరు ఛాంబర్లో శుక్రవారం మెడికల్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు వసతిగృహా సౌకర్యాలు,104,108 వాహనాలు, తదితర అంశాలపై జిల్లా వైద్యరోగ్య శాఖ, డిసిహెచ్ యస్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అవసరమైన వారికిశస్త్రచికిత్సలుజరిగేలా వైద్యులు చూడాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. సిసి కెమెరాల ద్వారా వైద్య సిబ్బంది పనితీరునుపర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.మెడికల్ కాలేజీ టెక్నీషియన్లు, టెక్నికల్ పోస్టులను త్వరితగతిన భర్తీప్రక్రియను పూర్తి చేయాలన్నారు.శిథిలావస్థకు చేరిన108 వాహనాలను వేలం వేసి, కొత్త వాహనాలకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని సంబంధిత అధికారులను కె.వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లా మెడికల్ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకువసతి,విద్యాబోధనపట్ల సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం మెడికల్ విద్యార్థులు వసతికి ఏటువంటి ఇబ్బందులు లేవని,అయితే సెప్టెంబరు 5వ తేదీ నాటికి మూడవ బ్యాచ్ 150 మంది విద్యార్థులు వస్తారని వీరికి వేరే చోటఅన్ని సౌకర్యాలు ఉన్న వసతిగృహభవనాన్ని పరిశీలించాలని సూచించారు.ఈ లోపుగా మాతాశిశు భవనం రెండవ ఫ్లోర్లోతాత్కాలికంగా వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఇదే హాస్పటల్లో

- తరువాయి 2లో..

## మళ్లీ ముంపునకు గురైన

# కనకాయలంక కాజ్ వే





**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** పెరిగిన వరద కారణంగాశుక్రవారం మండలంలోని కనకాయ లంక కాజ్‌వే ముంపునకు గురైంది.దీంతో ప్రయాణికులు, విద్యార్థులకు పడవ పాట్లు తప్పలేదు. మండలంలోని దొడ్డిపట్ల గోదారి నది ఒక మాదిరి వరదొస్తేచాలు ఈగ్రామప్రజలకు పడవ ప్రయాణం తప్పడం లేదు.దీన్ని దృష్టిలో ఉంచుకునే రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు. దూరదృష్టితో రూ.23కోట్లు నిధులతో ఈ ప్రాంతంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన కూడా చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

# మాదకద్రవ్యాల నియంత్రణకు సమిష్టిగా కృషి

- అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా ఎన్ కార్డ్ (జిల్లా స్థాయి కమిటీ ఫర్‌బెటర్ కోఆర్డినేషన్ ఇన్ కంట్రో లింగ్ గంజాయి,ఇతర మాదకద్రవ్యాల నియంత్రణ) పై సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో గంజాయి సాగు నియంత్రణ, రవాణా, అమ్మకం, వినియోగం, అవగాహన,గంజాయికి బానిసలు అయిన వారికి వైద్య సహాయం, పునరావాసం అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగంపై అనర్థాలను ప్రజలకు తెలియచెప్పేందుకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, కళాశాలు, సంక్షేమ వసతి గృహాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జిల్లాలో పోలీస్,

- తరువాయి 2లో..

## 7న శ్రీవారి ఆలయం మూసివేత



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన చిన్నవెంకన్న ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భముగా వచ్చేనెల సెప్టెంబర్ 7వతేదీ మధ్యాహ్నం 12.30 గంటలకు మూసి వేనున్నట్లు ఆలయ ఓఎన్‌వి సత్యనారాయణమూర్తి ప్రకటనలో తెలిపారు. మరుసటి రోజు 8వ తేదీన ఉదయం ఆలయంలో పుణ్యాహావాచనం జరిపి 9:30 గంటలకు భక్తులకు స్వామివారి సర్వదర్శన భాగ్యాన్ని కల్పిస్తామని ఆయన తెలిపారు. భక్తులు గమనించగలరని కోరారు.

## కౌన్సిల్లో పోటా పోటీ

# నిరసనలు

- మున్సిపల్ చైర్ పర్సన్‌తో సహా వైసిపి కౌన్సిలర్ల వాకౌట్





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** మున్సిపల్ సాధారణ సమావేశం శుక్రవారం చైర్‌పర్సన్ బర్రెశ్రీ వెంకటరమణ అధ్యక్షతన ప్రారంభమైంది. ఎజెండా చదవక ముందే ఏడాది నుండి కౌన్సిల్ తీర్మానం చేసిన పనులను ఎందుకు నిర్వహించటం లేదని,తీర్మానం అయిన వారం రోజులలో టెండర్లు పిలవాల్సి

- తరువాయి 2లో..

# బాలిక అత్యచారం కేసులో ముద్దాయికి 20ఏళ్ల జైలు శిక్ష

**- రూ.5 వేల జరిమానా - రూ.50వేల పరిహారం**
**- న్యాయమూర్తి ఆదేశం**

**ఏలూరు/టి.నరసాపురం,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా స్పెషల్ జడ్జ్ స్పీడ్ ట్రైల్ ఆఫ్ ఆఫెన్స్ అండర్ పోస్కో యాక్ట్ కోర్టు న్యాయ మూర్తి కె వాణిశ్రీ టి.నరసాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 256/2018 అండర్ సెక్షన్ 376(2)(,ఎఫ్) ఐపీసీ క్రిమినల్ అమెండ్మెంట్ యాక్ట్ 2013 అండ్ సెక్షన్ 6 ఆఫ్ 20 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. పిల్లె వెంకటేశ్వరరావు అలియాస్ నందా వయసు37 సంవత్సరాలు సాయంపాలెం, టీ నర్సాపురం మండలం,అను వాని పై నేరం రుజువు అయిన నేపథ్యంలో 20 సంవత్సరాల జైలు శిక్ష, 5 వేల రూపాయలు జరిమానా, జరిమానా కట్టని పక్షాన 6 నెలల పాటు జైలు,న్యాయమూర్తి విధించారు. 50 వేలు రూపాయలు పరిహారం అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు.

- నేరం జరిగిన విధానం - ఫిర్యాదుదారులు,ఆమె కుటుంబం కూలీ పనులతో జీవనం సాగిస్తున్నారు. వారి 4 సం.ముల మైనర్ బాలిక ను ది 22.12.2018 ఉదయం 10:20 గంటల సమయంలో, ముద్దాయి అయిన పిల్లె వెంకటేశ్వరరావు (నందా) అని అతను ఫిర్యాది కుమార్తెను తన ఇంట్లోకి తీసుకెళ్ళాడు. 15 నిమిషాల తర్వాత మైనర్ బాలిక అక్కడ నుంచి ఏడుస్తూ బయటకు వచ్చింది.ఫిర్యాదుదారులు తమ కుమార్తెను ఇంటికి తీసుకెళ్ళి, శరీరంపై తనిఖీ చేయగా, ప్రైవేట్ భాగాలలో ఎర్ర బడటం కనిపించింది. బాలికకు ఆ ప్రదేశానికి సంబంధించిన నొప్పి ఉందని తెలిపింది. వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులతో చర్చించి, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ పి మహేశ్వరావు టీ నర్సాపురం పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినట్లు, అనంతరం సదరు కేసులో జంగారెడ్డి గూడెం సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ సిహెచ్ మురళి కృష్ణ దర్యాప్తు చేసి ఈ కేసులో ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. అనంతరం కేసు దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేశారు. ఈ కేసులో వాదోప వాదాలను స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. అమర శ్రీనివాస్ ముద్దాయిలకు శిక్ష విధించారు.

ఈ కేసులో సాక్షులను పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వర రావు జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, టి.నరసాపురం ఎస్ఐ జయ బాబు, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఎంసుబ్బారావు ఆధ్వర్యములో టీ నర్సాపురం పోలీస్ స్టేషన్ కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ 1635 ఎం.జయరాజు కోర్ట్ మానిటరింగ్ సెల్ సభ్యులు మహిళ ఆయన హెడ్ కానిస్టేబుల్ రమణా,హెడ్ కానిస్టేబుల్ 1838 ఎం.శ్రీనివాస్ సకాలంలో సాక్షులను న్యాయస్ధానం వారి వద్ద ప్రవేశపెట్టి సాక్ష్యం ఇప్పించిన నేపథ్యంలో ముద్దాయికి శిక్ష విధించారు. పై కేసులో ముద్దాయికి శిక్ష విధించడం ప్రతిభ కనపరిచినటు వంటి అధికారులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# సదరం కోసం దివ్యాంగుల సతమతం

**మొదటిపేజి తరువాయి**

నిర్వహిస్తే దివ్యాంగులకు ఇబ్బంది ఉండేది కాదు.రోజు కొందరు చొప్పున ఏలూరురావాలంటే ఎంతకష్టమో ఆలోచిం చాలి. కాగా మరి కొందరికి సదరం పరీక్షకు రావాలో ? వద్దో ? అనే సచారం ఇవ్వక పోవడంతో మరో వైపునకొందరుఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకొని, పింఛన్ కోసం దివ్యాంగులకు అగ్నిపరీక్ష పెట్టకుండా మానవతా దృక్పథంతో,వారికిఇబ్బందులు లేకుండా వ్యవహరిం చాలని పలువురు కోరుతున్నారు.

# రూ.4కోట్ల 22 లక్షలతో రోడ్ల నిర్మాణం

**- ఆర్ అండ్ బి అధికారి డిఈఈ హరికృష్ణ**

**టీ నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టీ నర్సాపురం - బొర్రంపాలెం అడ్డరోడ్డు వరకు రూ.4కోట్ల 22 లక్షల అంచానలతో రోడ్డు టెండర్ ప్రక్రియ పూర్తయిందని అక్టోబర్ మొదటి వారంలో పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి అధికారి డిఈఈ హరికృష్ణ తెలిపారు.శుక్రవారం సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ టి.నర్సాపురం సెంటర్ నుంచి మూడు కిలోమీటర్లు. బొర్రంపాలెం గ్రామం నుంచి అడ్డరోడ్ వరకు సుమారు రూ.7 కిలోమీటర్లు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, మొత్తం 10 కిలోమీటర్లకు నాలుగు కోట్ల 22 లక్షల రూపాయలతో ఈ రోడ్డు పనులు పూర్తి చేస్తామని వివరించారు.

# తెలుగును సంరక్షించుకోవాలి

**- వై ఎన్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం**



**నరసాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగు వెలుగు కార్యక్రమంలో భాగంగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు ధవళ లక్ష్మీనరసింహారావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మన మాతృభాష అయిన తెలుగు ప్రస్తుతం అంతరించే స్థాయికి దగ్గరలో ఉందని, యునెస్కో ప్రకటించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని అధిగమించి మన భాషను అభివృద్ధి చేసుకొని, సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం వ్యవహారిక భాషా పితామహునిగా పిలవబడుతున్న గిడుగు రామమూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని మాతృభాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం అన్నారు.ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు అధ్యక్షత వహించారు. కళాశాల అకాడమిక్ సలహాదారుడు ఆర్ వి సుబ్బారావు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు కృషి ఫలితంగా ఈరోజు మనం వ్యవహారిక భాషా ఫలాలను అనుభవిస్తున్నామని అన్నారు. హెచ్ ఆర్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ చినమిల్లి శ్రీనివాస్, కళాశాల డీన్ గంధం రామకృష్ణ, తెలుగు శాఖా విభాగాధిపతి సాదే యాకోబు, సంస్కృత శాఖా విభాగాధిపతిరాలు డాక్టర్ కె.వి.ఆర్.బి.వరలక్ష్మి, జాగ్రఫీ శాఖ విభాగాధిపతి కె సి ఎస్ వి రమణ, భీమడోలు ప్రసాద్, బీఈడీ వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

**- ఏపీ సిపిఎస్ ఈఏ మండల కార్యదర్శి వెలుగు ప్రసాద్**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన సిపిఎస్ పై మాట్లాడకపోవడం బాధాకరమని ఏపీ సిపిఎస్ ఈఏ మండల కార్యదర్శి వెలుగు ప్రసాద్ అన్నారు. సెప్టెంబర్ 1ఛలో విజయవాడ పోస్టర్‌లను బుట్టాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్,తహసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెలుగు ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటిన సిపిఎస్ మీద ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు.సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే ధర్నాలో సిపిఎస్ ఉద్యోగులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివిధ శాఖల ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టండి



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమనిబాల్యవివాహాలను అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జంగారెడ్డి గూడెం బార్ అసోసియేయిన్ మాజీ అధ్యక్షులు అచ్యుత శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేర కు బాల్య వివాహాల నిషేధం పై అవగాహనా కార్యక్ర మాన్ని గురువారం బుట్టాయగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జంగారెడ్డి గూడెం బార్ అసోసియేయిన్ మాజీ అధ్యక్షులు అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేద చట్టం గురించి అందరూ అవగాహన కలిగివుండాలనీ పేర్కొన్నారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కుసుమ,అధ్యాపకులు శృతి, బార్ అసోసియేషన్ సభ్యులు ఏ.వి.వి.భువనేశ్వరి, డి.ఆర్.వి.కృష్ణ, బల్లె సాయి కుమారి,తోట పద్మిని తదితురులు పాల్గొన్నారు.

## 108 వాహనాలు అత్యవసర సేవలందించాలి

**మొదటిపేజి తరువాయి**

ప్రస్తుతం ఉన్న డిసిహెచ్ యస్ కార్యాలయాన్ని వేరే చోట భవనానికి షిఫ్ట్ చేసి, ఖాళీ చేసిన భవనాన్ని హాస్పిటల్‌కి అప్పజెప్పాలని అన్నారు. నర్సింగ్ కాలేజీ, నర్సింగ్ స్కూలు ,వసతి గృహాలు ప్రస్తుతం జనరల్ హాస్పిటల్ ఒక ఫ్లోర్లులో కార్యకలాపాలు జరుగుతున్నాయని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలోకి వీరిని షిఫ్ట్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు .ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ గ్రౌండు ,ఫస్ట్ ఫ్లోరు ఒక మాసంలో పూర్తి చేయాలని ఏపియంయస్ ఐడిసి అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జె. అమృతం, డిసిహెచ్ యస్ డా.బి.పాల్ రాజు,సూపర్డెంటు యం.యస్.రాజు,వైస్ ప్రిన్సిపాల్ డా.కె.భాస్కర్,108 మేనేజరు డి.రాజు, ఏపియంయస్ ఐడిసి ఇంజనీరు యు.యస్.వై.రాజబాబు, అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు సమిష్టిగా కృషి

**మొదటిపేజి తరువాయి**

ఎక్సైజ్ శాఖలు మాదకద్రవ్యాలు వినియోగంపై పక్కాగా తనిఖీలు చేసి నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో మత్తు పదార్థాలకు అలవాటు పడి చికిత్స పొందుతున్న కేసులు ఏమైనా ఉన్నాయా అనేది పరిశీలించాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ 2025 జనవరి నుండి నేటి వరకు ఎన్‌డిపిఎస్ యాక్ట్ కింద 8 కేసులు నమోదయాయని, 33 మందిని అరెస్టు చేయడం జరిగిందని, 25.286 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి ఒక వాహనాన్ని కూడా సీజ్‌చేయడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలు వినియోగిస్తే కలిగే అనర్ధాలపై 86 పాఠశాల సమీపంలో, 225 కళాశాలల సమీపంలో గోడ పత్రికలను అంటించడం జరిగిందని, జిల్లాలోని 71 ప్రముఖ కూడళ్ళల్లో కూడా హోర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 295 కాలేజీలు వద్ద, 589 బహిరంగ ప్రదేశాల్లో, 56 గ్రామాల్లో అవగాహన కొరకు సమావేశాలను కూడా నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, ఇంచార్జ్ జిల్లా రవాణా అధికారి డి ఎస్ ఎస్ నాయక్, ఆర్డీవోలు దాసిరాజు, కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఖతీబ్ కౌసర్ భానో, డీఎస్పీలు జైసూర్య,శ్రీ వేద,డి.విశ్వనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ జి.గీతాబాయి, డిసిహెచ్‌ఎస్ పి.సూర్యనారాయణ, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి వివిఎస్‌బి రామాంజనేయ రాజు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కే వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పుష్ప రాణి,పిడి డిఆర్డిఏ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఈఓ ఏడి సత్యనారాయణ, ఈగల్ టాస్క్ ఫోర్స్ ఎస్పై, పాల్గొన్నారు.

## కౌన్సిల్లో పోటా పోటీ నిరసనలు

**మొదటిపేజి తరువాయి**

ఉండగా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కమిషనర్‌ను వైసీపీ కౌన్సిలర్లు నిలదీశారు. ఈ విషయమై జనసేన,వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, బొంతు రాజశేఖర్‌లు మాట్లాడుతూ సుమారు 75 పనులకు తీర్మానం చేసి ఆరు నెలలు పూర్తయిందని, కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మున్సిపాలిటీలో అభివృద్ధి జరగకుండా అడ్డుపడుతు న్నారని కమిషనర్ను బదిలీ చేయాలని కోరుతూ సభ నుండి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. మరో వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ నరసాపురం జిల్లా కేంద్రంగా చేయాలని, శనివారంతో ప్రతిపాదనలు స్వీకరించే సమయం పూర్తవుతున్నందున మున్సిపాలిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరారు. అనంతరం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణతో సహా వైసీపీ కౌన్సిలర్లు అందరు సభ నుండి బయటికి వెళ్లిపోయారు. అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నినాదాలు చేశారు. **-కమిషనర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి-** అభివృద్ధిని అడ్డుకుంటున్న కమిషనర్‌ను బదిలీ చేయాలని నినాదాలు చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ నరసాపురం పట్టణంలో ప్రజల కోసం పారిశుద్ధ్యం,తాగునీరు, డ్రైన్లు, రోడ్లు నిర్మాణానికి 75 పనులు చేపట్టేందుకు తీర్మానం చేశామన్నారు. ఇప్పటివరకు ఆ పనులకు టెండర్లు పిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్ వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వైసీపీ కౌన్సిలర్ల నిరసన తెలిపి వెళ్లిపోయిన అనంతరం జనసేన కౌన్సిలర్లు, ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్ గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. చైర్ పర్సన్ నిరంకుశ వైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు. పోటాపోటీగా జరిగిన నిరసనలతో మున్సిపాలిటీ ప్రాంగణం హోరెత్తింది. ఇదే విషయమై మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య ను వివరణ కోరగా గత వైసిపి ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు చేపట్టిన పనులకు ప్రభుత్వం నుండి సుమారు 6 కోట్ల రూపాయలు బకాయిలు విడుదల కాలేదని, పాత బకాయిలు రాకుండా కొత్తగా పనులు చేపట్టటం ఇబ్బందికరంగా మారిందన్నారు.పాత బకాయిలు విడుదల అయిన వెంటనే కౌన్సిల్ తీర్మానించిన పనులు చేపట్టేందుకు సిద్ధంగా కమిషనర్ తెలిపారు.

# పెయింటింగ్ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో పెయింటింగ్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగినది. ఈ సమావేశాని ఉద్దేశించి పెయింటింగ్ కార్మికుల ఏలూరు కన్వీనర్ లొట్ల సత్యనారాయణ మాట్లాడుతూ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పరిరక్షిం చాలని, బోర్డులో ఉండే పథకాలన్నీ తక్షణం పెయింటింగ్ కార్మికులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 21వ తేదీ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశం ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరుగును.

కనుక పెయింటింగ్ కార్మికులు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా శుక్రవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. వన్ టౌన్,టూ టౌన్ ఏరియాలో పెయిం టింగ్ కార్మికుల అడ్డాలో విస్తృతస్థాయి కరపత్రాలతో ప్రచారం చేయాలని సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో ఐదుగురితో అడాప్ట్ కమిటీ ఏర్పాటు చేసుకున్నా ము,ఏలూరు పెయింటింగ్ కార్మికుల సంఘం కన్వీనర్‌గా లొట్ల సత్యనారాయణ,అడాప్ట్ కమిటీ సభ్యులుగా ,కోరాడ రెడ్డి, పాంద్రంకి రాజు, హలీం, ప్రతాప్‌లు ఉంటారు. ఈ సమావేశానికి మీసాల ప్రసాద్, కృష్ణ, జి నాగరాజు, ఉదయం యేసు, పి శ్రీను వాస్, లక్ష్మణ తదితరులు నాయకత్వం వహించారు.

## ఘనంగా తెలుగు భాష వేడుకలు



**కైకలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక జాగృతి స్కూల్లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా దండే బెనర్జీ పాల్గొన్నారు. చిన్నారు లపై మహిళలపై అంతరించిపోతున్న పిచ్చుకలు పై తనదైన శైలిలో కవితలను ఆలపించారు. విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేశారు. విద్యార్థుల అభివృద్ధికి తెలుగు భాష ఎంతో అవసరమని సూచనలు ఇచ్చారు. కొంతమంది విద్యార్థులు తెలుగు భాష కవుల వేషధారణలతో అలరించారు. తెలుగుదనం ఉట్టిపడేలా అనేక రకాల వంటకాలను నాటకాలను బుర్రకథ గేయాలను నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జాగృతి స్కూల్ కరస్పాండెంట్ పానేం జయ కిషోర్ బాబు మాట్లాడుతూ మరుగైపోతున్న తెలుగు భాషను అందరూ జ్ఞాపకం చేసుకోవాలని ప్రత్యేక గీతాన్ని వినిపించారు. పాఠశాలలో పనిచేసే తెలుగు ఉపాధ్యాయులను తోటి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ పానేం కిరణ్ బాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిన కొల్లు పెద్దిరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం విడుదల చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను శుక్రవారం రాష్ట్ర మత్స్య కార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పోత బత్తుల శ్రీనివాస్,మల్లాడి శ్రీనివాస్,కొప్పాడ నరేష్,పెద్ద సింగు గౌరీశంకర్, సంఘాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఊరేగింపులో జాగ్రత్తలు పాటించాలి



**కైకలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివ కిషోర్,డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆదేశా లపై టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ,రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్, ఎస్ఐ ఆర్. శ్రీనివాస్,రూరల్ ఎస్ఐ రాంబాబు వినాయక నిమజ్జనం ఊరేగింపు నేపథ్యంలో డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని డీజే ఓనర్స్ ,టెంట్ హౌస్ యజమా నులతో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాల ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగం వల్ల సమాజ ంలో కలిగే అశాంతి, శబ్ద కాలుష్యం అంశాలు ప్రధానంగా ఉన్నాయి. డీజే ,టెంట్ హౌస్ యజమానులు చట్ట నిబం ధనల వంటి నియమనిబంధనలను గమనించి పాటించవ లసిందిగా స్పష్టం చేశారు. అలాగే, ఈ పండుగ స్వభావం, ప్రజా ఆచరణకు అనుగుణంగా, దైనందిన జీవనశైలిలో అంతర్గత,సామూహిక శాంతిని కాపాడేందుకు సహకరి ంచాలని కూడా సూచనలు ఇచ్చారు. అవి పాటించకపోతే, చట్టప్రకారంకఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 100 యూనిట్ల రక్తదానం చేసిన డ్వామా సిబ్బంది

– శిబిరాన్ని ప్రారంభించిన పీడీ కె.సి.హెచ్.అప్పారావు



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ , రెడ్‌క్రాస్ అధ్యక్షురాలు సి.నాగరాణి పిలుపు మేరకు, ప్రతి ప్రభుత్వ విభాగం ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించాలనే ఆదేశాల కొనసాగింపులో, జిల్లా నీటి నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో భీమవరం, తణుకు రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్లలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సి.హెచ్. అప్పారావు రక్తదాన ప్రాముఖ్యతను వివరించి, అత్యవసర సమయంలో ప్రాణాలను రక్షించడానికి రక్తదానం ఎంత ముఖ్యమో చెప్పారు. కలెక్టర్ సూచన మేరకు డ్వామా సిబ్బంది తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పాల్గొని, భీమవరం ,తణుకు కేంద్రాల్లో కలిపి 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.గవర్నమెంట్ ఉద్యోగులు కేవలం విధులకు పరిమితం కాకుండా, సామాజిక మానవతా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు డ్వామా సిబ్బందిని ఆయన అభినందించారు.రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డా.ఎం.ఎస్.వి.ఎస్. భద్రిరాజు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ విభాగాల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలను ప్రారంభించడం ప్రజల్లో రక్తదా నంపై అవగాహన కల్పించడానికి, ప్రోత్సహించడానికి ఎంతో దోహదప డుతోంది అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు డా. డి.ఎస్. వర్మ (మెడికల్ ఆఫీసర్),డ్వామా నుండి శ్రీనివాస్,రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ మల్లేశ్వరరావు కృషి చేశారు.

## జడ్‌పి హైస్కూల్‌లో ఘనంగా మాతృభాష, క్రీడా దినోత్సవ వేడుకలు




**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు మండలం మద్దాయికుంట గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. హెచ్ఎం దారపురెడ్డి భాస్కర్రావు మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు మాతృభాషా దినోత్సవం జరుప నున్నట్లు తెలిపారు. గ్రాంథిక భాషలోని తెలుగును వ్యవహారిక భాషలోకి తీసుకొస్తూ, తీయనైన అమ్మ భాషా తెలుగుని తెలుగు వాళ్ళందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. తెలుగు ఉపాధ్యాయులు శివ నాగరాజ్ మాట్లాడుతూ తెలుగు భాష అజంత భాషను కృష్ణ దేవరాయలు సిపి బ్రౌన్ వంటి విదేశీయులు కూడా తెలుగు భాషా గొప్పతనాన్ని కొనియాడరని, అన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ప్రశ్నావళి, వకృత్వం పోటీలు గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలుపై పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు

## జడ్‌పి హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ దంపతులను సత్కరించిన ఎమ్మెల్సీ గోపి



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న పులకండం శ్రీనివాస్ దంపతులను ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ గోపి మూర్తి సత్కరించారు.శు క్రవారం హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని 36 సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా ఎంతోమంది మేధావులను శ్రీనివాస్ తయారు చేశారని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయన సేవలు సమాజానికి అవసరమని, విద్యార్థులను తీర్చిదిద్దటంలో ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొండపాటి వెంకట్, ఎంఈఓ పి పుష్పరాజ్యం, పులపర్తి ప్రతాప్, పులకడం వీర రాఘవులు,పలు ఉపాధ్యాయులు, శ్రీనివాస్ దగ్గర చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్న కొందరు మాట్లాడారు.పలు ప్రాంతాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు శ్రీనివాస్ దంపతులను ఘనంగా సత్కరించారు.

## ఎంపిడిఓ కార్యలయంలో ఆది కర్మయోగి శిక్షణ కార్యక్రమం



**కుక్కునూర్,మేజర్‌న్యూస్:** కుక్కు నూరు మండల పరిషత్ కార్యాల యంలో ఆది కర్మయోగి శిక్షణ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎంపీడీవో నరసింహారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు పూర్తిస్థాయిలో వారికి అందించాలని ,అందుకు కావలసిన సూచనలు సలహాలు సచివాలయ సిబ్బంది బాధ్యతగా తీసుకొని గిరిజనులకు పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు.2047 నాటికి ప్రతి గిరిజనుడు అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వీరస్వామి డిఆర్ఓ కేసరి ఎంఈఓ గిరి భగవాన్ దాస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ కుమారి పంచాయతీ కార్యదర్శులు రమేష్ నాగాంజనేయులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి రూ.15 వేలు సాయం



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** పాలకొల్లు నియోజకవర్గం అడవి పాలెం గ్రామానికి చెందిన మేట్లపల్లి రత్నయ్య అనారోగ్యంతో బాధపడుతు మూడుసార్లు ఆరోగ్య నిమిత్తం ఆపరేషన్లు జరిగినవి. ఇటీవల కాలంలో కూడా గుండే ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. అతను వైద్యం నిమిత్తం జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.15 వేలు అందించడం జరిగింది. ఇతను ప్రతి నెల హాస్పిటల్ కి వెళ్లి మెడిసిన్ తెచ్చుకోవడానికి 4వేలు అవుతుందని నాలుగు నెలలకు సరిపడేగా రూ.15 వేలు స్పాన్సర్లు ఇవ్వగా ఆ కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు,జాతీయ సేవ ప్రతిభ పురస్కారం గ్రహీత గెడ్డం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ బాధితులు అడిగిన 48 గంటల్లోనే స్పాన్సర్లకు ఈ విషయం తెలియజేసి అతని సమస్యను కొద్దిగా అయినా తీర్చాలని సహాయం అందించడం జరిగింది అన్నారు. గౌరవ అధ్యక్షులు మానవతావాది భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ ప్రతి నెల ఒక కుటుంబానికి ఏదో విధంగా సహాయపడుతున్న జై భీమ్ యువసేన ఫౌండేషన్ సభ్యులను, స్పాన్సర్లను అభినందించారు. వెటర్నటీ డాక్టర్ వలవల విష్ణు బాలాజీ,నార్ని మేరక సొసైటీ రిటైర్డ్ ఎంప్లాయ్ వడ్డీ నరసింహారావు,పెనుమత్రు హానోకు పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గిడుగు రామ్మూర్తి162వ జయంతి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** రసధుని సాహితీ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అల్లు వెంకట సత్యనారాయణ పురపాలక ఉన్నత పాఠశాల నందు తెలుగు వ్యావహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి గారి 162 వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుక ఘనం గా నిర్వహించారు,ఈ రసధుని సాహితీ సభకు ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి వెంకట రత్నం స్వాగతం పలుకగా అధ్యక్షులు కొట్టి భాస్కరరావు అధ్యక్షత వహించి దేశభాషలందు తెలుగు లెస్స అని భాషేతురులు సైతం పొగిడినందునే తెలుగు భాషను 'ఇటాలియన్ ఆఫ్ థి ఈస్ట్ " అని అభివర్ణించారని పేర్కొన్నారు. ప్రధాన వక్త గా విచ్చేసిన సంస్కృతోపాధ్యాయిని అంగర నాగలక్ష్మి మానస మాట్లాడుతూ ఆంధ్రత్వం ఆంధ్రభాషాచ నాల్పస్య తపసహ్ ఫలమ్' అనగా ఆంధ్రత్వము, ఆంధ్రభాష ఎంతో తపస్సు చేస్తే పొందే ఫలితంతో సమానమని అన్నారు.ముఖ్య అతిథిలుగా ఈ పాఠశాల ప్రధానోపాధ్యయని చామకూరి ప్రభావతి,ర్యాలీ విష్ణు మూర్తి, తటవర్తి సుధాకర్,మాడభూషి కృష్ణప్రసాద్, కోలాటి పెద్దిరాజు,వివిఎస్ఎన్ రాజు చేగొండి రంగారావు, పేరిచెర్ల ప్రతాప్ రాజు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని, చేసిననవారిని గుర్తు చేస్తూ సభలో ప్రసంగించారు.భట్టిప్రోలు సత్యనారాయణ, చల్లా అన్నపూర్ణేశ్వరరావు, జి ఎస్ ఎన్ మూర్తి, వామన మూర్తి, జవ్వాజి కల్యాణ్ గంటా ముత్యాల నాయుడు, మానేం బసవరాజు,ఏవీఎస్ పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలలో ఛాంబర్స్ డిగ్రీ విద్యార్థుల హవా



పాలకొల్లు,మేజర్ న్యూస్ : దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో పట్టణ స్థాయి చదరంగం పోటీలు నిర్వహించారు, చాంబర్స్ డిగ్రీ ,పీజీ కళాశాల విద్యార్థులు ఈ చదరంగం పోటీలలో మొదటి బహుమతి ఎం. సౌమ్య బీఎస్సీ ,(డేటా సైన్స్) రెండవ బహుమతి జి.చాందిని బిసిఎ కైవసం చేసుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరావు తెలియచేశారు,

కళాశాల చైర్మన్ కె.వి నరసింహారావుమాట్లాడుతూ విద్యార్థులు అకాడమిక్ గాను క్రీడా స్ఫూర్తి పెంపొందించు కొనుట ద్వారా ఆల్రౌండ్ డెవలప్మెంట్ సాధించవచ్చునని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు ,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సంచార జాతుల స్వతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**– సంచార జాతుల సంఘం**
**వ్యవస్థాపక అధ్యక్షులు పెండ్ర వీరన్న**



**భీమవరం, నరసాపురం, మేజర్ న్యూస్ :** భీమవరంలోని అంబేద్కర్ భవనంలో ఈ నెల 30వ తేదీ శనివారం జరిగే భారతదేశ విముక్తి సంచార జాతుల 73వ స్వతంత్ర దినోత్సవ వేడుకను జయప్రదం చేయాలని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న కోరారు.

శుక్రవారం నర్సాపురంలో ఒక ప్రకటన విడుదల చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న 500 రాజ్యాల దగ్గర సైనికులుగా, గూడాచారులుగా, వారికి వైద్యం చేస్తూ, వారికి సహాయకులుగా ఉంటూ, హిందూ సంస్కృతిని సాంప్రదాయాన్ని గడపగడపకు కళారూపాల ద్వారా తీసుకెళున్న సందర్భంలో, బ్రిటిష్ సామ్రాజ్యం వాదులు వీరిని అనగదొక్కలన్న ఉద్దేశంతో కుట్రపూరితంగా, 1871 క్రిమినల్ ట్రైప్స్ యాక్ట్ తీసుకొచ్చి సుమారు 100 సంవత్సరాల పాటు పుట్టిన పిల్లవాడు మొదలు కొని చనిపోయే ముసలివాడు వరకు ఈ జాతులకు చెందిన ప్రతి వ్యక్తిని నేరస్తుడిగా చిత్రీకరిస్తూ,అక్కడే హతమార్చారని ఆయన అన్నారు.1949 సంవత్సరంలో భారత ప్రభుత్వం అనంతశయన అయ్యంగార్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి భారతదేశ వ్యాప్తంగా అధ్యయనం చేసి 1952 ఆగస్టు 31 వ తారీఖున భారతదేశవ్యాప్తంగా నేరస్తులుగా ఉన్న సంచార జాతుల వారిని విముక్తి జాతులుగా గుర్తిస్తూ చట్టం తీసుకురావడం జరిగిందని ఆయన తెలిపారు. సంచారజాతులు సంఘం గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సంచారజాతుల స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆ సందర్భంలో ఒక రోజు ముందు ఈనెల 30వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా భీమవరం వీరమ్మ పార్కు దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కార్యాలయంలో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన ఈ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

# మహిళా కళాశాల సిబ్బందికి ఎమ్మెల్సీ గోపి మూర్తి మద్దతు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** బిజిబి ఎస్ ఉమెన్స్ కాలేజీ ఆస్తుల పరిరక్షణకు, అధ్యాపకుల ఉద్యోగ భద్రత కనీస వేతనాలు ఇవ్వటకు, ప్రభుత్వం నిజ నిర్ధారణ ,పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బి గోపి మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఉమెన్స్ కాలేజీ ఆస్తులు పరిరక్షణ కోసం అధ్యాపకుల ఉద్యోగ భద్రత జీతాల కోసం 63 రోజులుగా దీక్ష నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని శుక్రవారంసందర్శించి వారికి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బిజిబి ఎస్ ఉమెన్స్ కాలేజీలో అధ్యాపకులు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. మహిళా కాలేజీ అభివృద్ధి కోసం దాతలు దానం చేసిన ఆస్తులను అన్యాక్రతం చేయటం తగదన్నారు. మహిళా కళాశాల ఆస్తులు కాపాడటానికి ప్రభుత్వం ఆస్తుల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు,కాలేజీ కమిటీ సభ్యులు బిల్లు బ్రదర్స్, అధ్యాపకులు పిల్లి ఝాన్సీ లక్ష్మి, వీరవల్లి గంగా లక్ష్మి, పోలేటి భవాని,టీ ఎల్ ఎస్ మనోహరి,జీ రాధా, సిహెచ్ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి డీన్ స్టూడెండ్స్, వెల్ఫేర్ డాక్టర్ కే.హిమబిందు హాకీ క్రీడాకారుడు, మేజర్ ద్యానచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించదానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు చదువుతోపాటు క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలని వివరించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ శీనివాసన్ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో అద్భుత ప్రతిభను కనబరిచి సంస్థకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని వివరించారు. అనంతరం విద్యార్థులు పరిపాలనా భవనం నుంచి నిట్ తూర్పు ముఖద్వారం వరకు హ్యాకథాన్ (నడక) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాస్ అసిస్టెంట్లు సంధ్యారాణి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం




**తణుకు,మేజర్ న్యూస్ :** తణుకు శ్రీ చైతన్య పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పార్థసారథి,కోఆర్డినేటర్ రామారావు, పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు నాగ రజిని తెలుగు ఉపాధ్యాయులు బసవాచారి విద్యార్థులకు తెలుగు భాష ఔన్నత్యం గురించి, గొప్పదనం గురించి తెలియజేశారు. గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటూ ఉన్న వ్యవహారిక భాషా ఉద్యమానికి ఆయన ప్రధాన సూత్రధారుడు గ్రాంథికంలో ఉన్నటువంటి తెలుగును వ్యవహారకానికి పట్టించే అందరికీ సులభంగా అర్థమయ్యేలా చేసినటువంటి వ్యక్తి. అంతటి మహనీయుడు మనకి జన్మించటం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఆయన చేసిన సేవలు మనం మరువలేనటువంటివి తెలుగు భాషను ప్రేమిద్దాం. తెలుగు తీపిదనాన్ని అందరికీ పంచుదాం తెలుగు భాషకు వందనం అని విద్యార్థులతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసరావు,సి ఇన్చార్జ్ మణికంఠ, ప్రైమరీ ఇంచార్జ్ మాధురి, తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత జీవితంలో స్థిర పడాలి : బిషప్ జయరావు





### సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**పెదవేగి,మేజర్ న్యూస్ :** సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం పెదవేగి మండలం విజయరాయి గ్రామంలో ఉన్న ఏలూరు సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలోని జైసాల్ శిక్షణాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఏలూరు మేత్రాసనం పీఠాధిపతులు మోస్ట్ రెవరెండ్ డాక్టర్ జయరావు పొలిమేర, సోషల్ సర్వీస్ సెంటర్ చైర్మన్ జన్మదినాన్ని పురస్కరించుకొని మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశారు, సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ టీ ఇమ్మానుయేల్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని పొలిమేర జయరావు ప్రారంభించారు. ఈ జాబ్ మేళలో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిషప్ పొలిమేర జయరావు మాట్లాడుతూ ఏలూరు ఆర్‌సిఎం డయాసిస్ పరిధిలో ఉన్నత చదువులు చదివి వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు లభించక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఆలోచించి వారిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యువతీ యువకులు ఈ అవకాశం ఉపయోగించుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన కార్డినల్ ఓస్వల్డ్ గ్రేషియస్ ఆర్చ్ బిషప్ ముంబై హాజరయ్యారు. ఇటువంటి అవకాశాలను యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు మరో అతిథి ముంబై హైకోర్టు అడ్వకేట్ జాకీం ఎఫ్ రేస్ మాట్లాడుతూ ఏలూరు పీఠం ద్వారా జరుగుతున్న సేవలను అభినందించారు అనంతరం ఫాదర్ టీ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో బిషప్ జయ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ సెక్రెటరీ ని పంపించి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జాబ్ మేళకి హాజరైన ప్రతి ఒక్కరికి ఉచిత భోజన వసతి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ ఫాదర్ పి.బాల వికార్ జనరల్ ఫాదర్ బి.రాజు ఎస్ఎస్సి వైస్ చైర్మన్,అండ్ మైఖల్ విచారణ కర్తలు ఏలూరు కతోలిక మహాదేవాలయం, ఫాదర్,జోజి ఎం ఎఫ్, ఫాదర్ స్టీవెన్, ఫాదర్ దివాకర్, ఫాదర్ సుందర్, ఫాదర్ ఆనంద్,ప్రకాష్ ఫాదర్, ఫాదర్ నాకు అనిల్,తదితర గురువులు పాల్గొన్నారు. మటకన్యలు, వేలాది సంఖ్యలో యువతి,యువకులు పెద్ద ఎత్తున హాజరై ఉద్యోగమేలను విజయవంతంగా పూర్తి చేశారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సర్వీస్ సెంటర్ సిబ్బంది, పెరికె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెరికె వరప్రసాద్, జై సాల్ ట్రైనింగ్ సెంటర్ ఉద్యోగులు సిబ్బంది,వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్దలు ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## రిషికొండలో పవన్ కళ్యాణ్‌తో విప్ నాయకర్



**విశాఖపట్నం, నరసాపురం, మేజర్ న్యూస్ :** విశాఖపట్నం రిషికొండలోని ప్యాలెస్ ను రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్,జనసేన ఎమ్మెల్యేలు ఆయనతో పాల్గొన్నారు. ప్రాజెక్టు నిర్వహణ, మెయింటెనెన్స్ పరిస్థితులపై డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. ప్రాజెక్టు ద్వారా సంవత్సరానికి సుమారు రూ.7 కోట్లు ఆదాయం వస్తోందని,అయితే కరెంటు బిల్లుల రూపంలో సంవత్సరానికి దాదాపు రూ.1 కోటి రూపాయలు ఖర్చు అవుతున్నాయని అధికారులు ఈ సందర్భంగా వివరించారు.

## ముగిసిన ఆది కర్మయోగి అభియాన్ ద్విదిన శిక్షణ



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** గ్రామాలలో అభివృద్ధి ప్రజల సంక్షేమం అందించడంలో సచివాలయ సిబ్బంది పాత్ర ముఖ్యమని ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన “ఆది కర్మయోగి అభియాన్” ద్విదిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని పేర్కొన్నారు. ఈ రెండు రోజుల శిక్షణలో వివిధ విభాగాల సిబ్బందికి ప్రతిస్పందనాత్మక పాలనసేవా భావం, పారదర్శకత, కర్తవ్యనిబద్ధత, ప్రజలతో అనుబంధం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ శిక్షణలో ముఖ్యంగా ఉద్యోగులు ప్రజల సమస్యలను సమయానుకూలంగా, సానుభూతితో, పారదర్శకంగా పరిష్కరించే పద్ధతులు నేర్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అంకన్నగూడెం, రాచన్నగూడెం, స్వర్ణవరిగూడెం, తాటియాకుల గూడెం, వంకావారిగూడెం గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వరద బాధితులకు మంత్రి పార్థసారధి చేయూత



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు పట్టణం 32 వ వార్డులో వర్షాల కారణంగా పెద్ద చెరువు పెద్ద తూము కొట్టుకుపోవడం వల్ల రాత్రి 2:30 గంటలకు సమీపాన వున్న ఇండ్లలోనికి వర్షపు నీరు చేరి అక్కడ ఉన్న వీధులు జలమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న మంత్రి కొలుసు పార్థసారథి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈ, ఏఈ, మునిసిపల్ కమిషనర్, మండల తాసిల్దార్లను ఆదేశించారు. వివిధ శాఖ అధికారులు సిబ్బంది మంత్రి పార్థసారథి ఓఎస్డి సమక్షంలో మరమ్మతులు చేపట్టి ఆస్తి నష్టము జరగకుండా కాపాడారు. నాలుగు కుటుంబాల ఇండ్లలోనికి నీరు చేరడం వల్ల జరిగిన వస్తు నష్టానికి మంత్రి పార్థసారథి సహకారంతో నాలుగు కుటుంబాల వారికి కొద్దిగా ఆర్థిక సహాయం, ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం వార్డు ఇంచార్జ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గొల్లు దుర్గాదేవి అందజేశారు. ఈ సందర్భంగా సహకరించినఅధికారులందరికీ,స్థానిక ప్రజలకు ముఖ్యంగా ఓఎస్డి ప్రకాశ రావు,ఎమ్మార్వో బద్రు తదితరులకు దుర్గా దేవి కృతజ్ఞతలు తెలిపారు.

## రిషికొండ ప్యాలస్ భవనాలు పరిశీలించిన జనసేన నేతలు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలస్ భవనాలను సేన టీం సందర్శించి పరిశీలించినట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన శాసనసభ్యులు, ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్శనలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూడా భాగస్వామ్యం అయ్యారు. రుషికొండ ప్యాలస్ నిర్మాణం,ప్రస్తుత పరిస్థితి,భవిష్యత్ వినియోగంపై ఉప ముఖ్యమంత్రితో కలిసి జరిగిన సమీక్షలో బాలరాజు పాల్గొన్నారు. ప్రజలకు ప్రయోజనం కలిగే విధంగా, పారదర్శకంగా, త్వరితగతిన పనులు పూర్తి కావాలని ఎమ్మెల్యే బాలరాజు అభిప్రాయం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు.

## తెలుగు వాడుక భాష కోసం ఉద్యమించిన గిడుగు : ఎమ్మెల్యే రాధాకృష్ణ



**తణుకు,మేజర్‌న్యూస్:** తెలుగులో వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో గ్రాంధిక భాషలో ఉండే తెలుగు పదాలను సామాన్యులు సైతం అర్థం చేసుకునేలా వాడుక భాష కావాలని రామమూర్తి చేసిన ఉద్యమం నేటి తరాలకు ఆదర్శనీయమని అన్నారు. కేవలం కొద్ది మందికి మాత్రమే పరితమయ్యే తెలుగు భాష వాడుక భాషగా మార్చడానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. తెలుగు భాష అనేది కొంతమందికే పరిమితం కాదని మాట్లాడే తెలుగులోనే పుస్తకాలు, పత్రికలు,రచనలు, నవలలు ఉండాలని ఎలుగెత్తి చాటిన ప్రముఖుడు గిడుగు వెంకట రామమూర్తి అని కొనియాడారు.

సాహిత్యం, పత్రిక భాష వాడుక భాషలోనే ఉండాలనే ఉద్యమాన్ని ముందుండి నడిపించారని గుర్తు చేశారు. తన 43 ఏళ్ల వయసులో ఉద్యమాన్ని ప్రారంభించి సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని రామమూర్తి నిరూపించారని సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా కవులు, రచయితలు, ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు విశిష్టతను తెలుసుకోండి

**– అమ్మ భాషను మరవకండి : మేధావుల పిలుపు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** తెలుగు భాష విశిష్టతను తెలుసుకోండి అమ్మ భాషను మరువకండి అంటూ ‘అరసం’ రాష్ట్ర కార్యదర్శి బి.ఎన్ సాగర్ పేర్కొన్నారు. మండలంలోని ములగలంపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో తెలుగు భాష పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం ప్రపంచీకరణ ప్రైవేటీకరణల నేపథ్యంలో వివిధ భాషలు సంస్కృతులు అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు భాష ప్రపంచ భాష భాషాభిమానుల భాషాగా శాస్త్రవేత్తల మండలమన్నన పొందిన భాష అని అన్నారు. ప్రస్తుతం తెలుగు మాట్లాడితే అనాగరికుడిగా ముద్ర వేయబడుతున్నాడు అన్నారు. ఈ పరిస్థితి నుంచి మన భాషను మన సంస్కృతిని కాపాడుకోవడం కోసం భవిష్యత్తు తరాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు ధ్యాన్చంద్ జీవిత విశేషాలను సభ ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి ప్రసాద్, సిహెచ్ ఏవి సత్యనారాయణ,పిడి ఎల్లప్ప, తాత సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమాన్ని అలరించారు.

# డయాలసిస్ రోగుల సమస్యల పరిష్కారానికి కృషి

– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ



**భీమవరంమేజర్ న్యూస్ :** భీమవరంలో డయాలసిస్ పేషెంట్లకు ఆరోగ్యశ్రీ కింద పొందే సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉన్నతాధికాలతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాను అని కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. శుక్రవారం భీమవరం పరిసర ప్రాంతాల నుంచి నరసయ్య అగ్రహారంలోని కేంద్ర మంత్రి నివాసానికి పెద్దసంఖ్యలో వచ్చిన డయాలసిస్ రోగుల బంధువులు కేంద్ర మంత్రిని కలిసి ఆరోగ్యశ్రీ సేవలను వర్మ హాస్పిటల్‌లో పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు.

నర్సాపురం, వీరవాసరం, మొగల్తూరు, ఉండి,పాలకొల్లు వంటి సుదూర ప్రాంతాల నుంచి భీమవరం వచ్చే వందలాది మంది డయాలసిస్ రోగులకు అన్ని రకాలఆరోగ్యశ్రీ సేవలు ఒకే ఆసుపత్రిలో లభిస్తే చాలా ప్రయోజనం ఉంటుందని లేకపోతే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని మంత్రి వర్మకు తెలిపారు. డయాలసిస్ రోగులకు ఇబ్బంది లేకుండా తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ డయాలసిస్ రోగులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, వైద్య పరంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

## చిన్న వెంకన్న ఆలయానికి రూ.10 లక్షలు విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయంలో నిర్వహిస్తున్న వివిధ ట్రస్ట్ లకు సికింద్రాబాద్‌కు చెందిన శ్రీ పద్మలత పరమేశ్వరన్ శ్రీ కార్తీక్ పద్మనాభన్ పేర్లన శ్రీ స్వామివారి శాశ్వత నిత్యా అన్నదాన ట్రస్ట్ కు రూ5,01,116లు అలాగే స్వామివారి గోసంరక్షణ టెస్ట్‌కు రూ5,01,116లు విరాళాన్ని సమర్పించారు. వారికి దేవాలయ ఏఈఓ నటరాజారావు, సూపరింటెండెంట్ కిషోర్, పథకాల బాండ్లను అందించి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి ప్రసాదాలను అందించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## గిడుగు స్ఫూర్తితో తెలుగు భాషా వికాసానికి కృషి చేయాలి





**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** దర్భగూడెం గ్రామంలోని సెయింట్ పీటర్ అండ్ పౌల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్. అమల కుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు గారికి నివాళులర్పించారు.తెలుగు ఉపాధ్యాయులు కొప్పుల వెంకన్న, ఉపాధ్యాయురాలు పి. పుష్పా మాట్లాడుతూ, గిడుగు పంతులు ప్రారంభించిన వ్యావహారిక భాషా ఉద్యమం వల్లే విద్యార్థులు సులభంగా విషయాలను అవగాహన చేసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు తెలుగు భాష ఆకృతంలో కూర్చుని వినూత్నంగా తెలుగు ప్రాముఖ్యతను తెలియజేయడం విశేషం. తెలుగు భాషను ప్రోత్సహించడంలో అందరూ తమ వంతు కృషి చేయాలని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

## 31న జిల్లా కేంద్రంపై అఖిల పక్ష సమావేశం



నరసాపురం,మేజర్‌న్యూస్ : నరసాపురంను జిల్లా కేంద్రం చెయ్యాలని కోరుతూ ప్రభుత్వానికి వివరణ తెలిపేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో, అఖిల పక్ష జేఏసి నేత, సీనియర్ నాయకులు నెక్కంటి సుబ్బారావు అధ్యక్షతన ఈ నెల 31న ఉదయం 10గం. లకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నారని జేఏసి సభ్యులు తెలిపారు.

శుక్రవారం వారు సమావేశం అయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాల మార్పుల పునః పరిశీలన లో భాగంగా లిభౌగోళిక అర్హతలు ఉన్న నరసాపురంను జిల్లా కేంద్రం చెయ్యాలని ప్రభుత్వం, జిల్లా కేంద్రాల పరిశీలన కమిటీ దృష్టిలో పెట్టేందుకు భవిష్యత్ కార్యాచరణపై అఖిల పక్షం సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల ముఖ్య నాయకులు, ప్రజా సంఘాలు, వ్యాపార సంఘాలు,ఛాంబర్ ఆఫ్ కామర్స్, భవన నిర్మాణ కార్మికుల సంఘం,వివిధ సంఘాల ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా నెక్కంటిసుబ్బారావు కోరారు.

# తెలుగు భాష ఒక మూలధనం

– డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వద్ది జనార్దన్ రావు



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** ప్రకాశం గ్రూప్ ఆఫ్ కాలేజీ లో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కార్యదర్శి టి.పీ. సారధి అధ్యక్షత వహించి తెలుగు భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు భాష తియ్యదనం , తెలుగు భాష గొప్పదనం తెలుసుకున్న వాళ్లకు తెలుగే ఒక మూలధనం.అని ప్రకాశం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వద్ది జనార్దన్ రావు తెలుగు భాష గొప్పతనాన్ని విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఉద్యమ పితామహుడు శ్రీ గిడుగు వెంకట రామ మూర్తి జయంతి గాను ఆ మహనీయుడిని స్మరించుకోవటమే తెలుగు భాషా దినోత్సవం అని విద్యార్థులకు ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులతో కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కుసుమ కుమారి, ప్రధాన అధ్యాపకులు హనుమాన్ చౌదరి,ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ శ్యాం ప్రకాష్,ప్రసాద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో అమ్మకోసం ఒక మొక్క కార్యక్రమం





**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకుని పచ్చటి మొక్కలను పెంచడంతో పర్యావరణాన్ని కాస్తయైనా కాపాడిన వాళ్ళం అవుదాం అని ప్రకాశం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వద్ది జనార్దన్ రావు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో నిర్వహించిన భారత యువజన క్రీడల మంత్రిత్వ శాఖ, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థిలతో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటించారు.విద్యార్థులు పర్యావరణం పై అవగాహన పెంచుకోవాలని మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చదనంతో ఉంటే ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తాయని విద్యార్థులకు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మేర యువ భారత్ అధికారి సాయి సింగ్ తివారి, కళాశాల ప్రధాన అధ్యాపకులు సిహెచ్ హనుమాన్ చౌదరి, ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్స్ ప్రసాద్ ,శ్యామ్, వరలక్ష్మి అధ్యాపకులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్‌పి పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి,తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా వారి చిత్ర పటాలకు పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి పుష్పలత మాట్లాడుతూ ప్రజల వాడుక భాషలో మాత్రమే విద్యాభ్యాసం జరగాలని, గ్రాంధికభాషలో వున్న సాహిత్యంను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి వారు చేసిన ఉద్యమాల గూర్చి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభతో రాణించాలి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** విద్యార్థులు అందరూ విద్యా, క్రీడా రంగాల్లో ప్రతిభ తో రాణించాలని జాతీయ క్రీడా కారులు, విశ్రాంత పి. డి.కర్రి కృష్ణా రెడ్డి అన్నారు.మండలం లోని మార్టేరు (నెగ్గిపూడి) శ్రీ వేణు గోపాల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవంతో పాటు తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు.తెలుగు భాషకు వెలుగు తెచ్చిన గిడుగు శ్రీ రామ మూర్తి జయంతి సందర్భంగా ఆయనకు జోహార్లు తెలిపారు.ఈ సందర్భంగా క్రీడల్లో, తెలుగు భాషలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం లో హెచ్.ఎం. కట్టా మధుసూదనరావు,పి.డి. జి.ఎస్.ఎస్. ప్రసాద రెడ్డి,సి హెచ్. శైలజ, వై.జాన్ కెనడీ, చదువుల వెంకట నరేంద్ర,మండల మానవతా సంస్థ ప్రతినిధి చిర్ల శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై హాస్టల్ విద్యార్థులకు అవగాహన






**నర్సాపురం, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు ,చిన్న వయస్సులో గర్భం దాల్చితే ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు అనే అంశం పై ఈ నెల 24 నుండి 30 వరకు జరుగుచున్న న్యాయ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక హాలండ్ వార్ఫ్ హాస్టల్ విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమానికి సూపరింటెండెంట్ మనోహర్ మణి అధ్యక్షత వహించగా సీనియర్ సివిల్ జడ్జి. జి.గంగరాజు ముఖ్య అధితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న మనసులో దాచుకోకుండా తల్లి దండ్రులకు,తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చెప్పి సమస్య నుండి బయట పడాలని, చదువు పట్ల ఏకాగ్రత ఉండాలన్నారు.సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ చదువుతో పాటు కరాటే, క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని , అందరూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలన్నారు.

డాక్టర్ మోహన మాట్లాడుతూ బాల్య దశలో వివాహం చేయడం వల్ల ఎనీమియా తో బాధ పడుతూ ఉంటారని,శారీరక, మానసిక ఒత్తిడికి గురవతారన్నారు.ఈ కార్యక్రమంలో సి.డి.పి.వో ఊర్మిళ,మహిళా ఎస్.ఐ జయలక్ష్మి,లీగల్ సర్వీసెస్ సభ్యులు దానయ్య నాయుడు, ఫణికర్, సతీశ్, ప్యానెల్ లాయర్స్ పద్మజ, శిరీష హాస్టల్ విద్యార్థులు, పద్మావతి,పి ఎల్ వి విజయ్ కుమార్, ప్రతిభ రాజీ,ఏ. ఎన్.ఎం లు,ఆశా వర్కలు పాల్గొన్నారు.తదనంతరం న్యాయమూర్తి హాస్టల్ గదులు, వంటశాల ను పరిశీలించారు.

## 1న ఛలో విజయవాడ
## సిపిఎస్ ఉద్యోగుల సభ జయప్రదం చేయాలి




**ఏలూరు,మేజర్ న్యూస్** :సెప్టెంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఉద్యోగుల సంఘం జరపతలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ చోడగిరి శ్రీనివాస్ కన్వీనర్ నెరుసు రామారావు. ఐకాస నాయకులు ఆర్ ఎస్ హరనాథ్ పిలుపునిచ్చారు. 2004 లో సెప్టెంబర్ 1 వ తేదీన ఆనాటి యూపీయే ప్రభుత్వం కేంద్రం లో అధికారంలోకి వచ్చా నేషనల్ పెన్షన్ స్కీంని 2004 తరువాత అటు,కేంద్రంలో గానీ, రాష్ట్రంలో గాని ప్రభుత్వ నియామకాలలో ఉద్యోగం పొందిన ప్రతి ఉద్యోగి ఈ నేషనల్ పెన్షన్ స్కీం పరిధిలో కి వస్తారని పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టాన్ని తీసుకొచ్చి ఉద్యోగుల కి సంబంధించి భవిష్యత్‌లో పెన్షన్ లేకుండా ఉద్యోగి వాటా క్రింద 10 శాతం జీతం లో మినహాయించి ప్రభుత్వ వాటా క్రింద 10 శాతాన్ని ఎన్ఎస్‌డిఎల్ ద్వారా సెక్యూరిటీ లుగా షేర్ మార్కెట్ లో పెట్టి సదరు ఉద్యోగి రిటైర్ అయిన తరువాత పెద్ద మొత్తంలో ఉద్యోగి కి ఇస్తామని ఆ చట్టంలో పొందుపరిచారు...ఈ విధానం వద్దని చెప్తూ అటు కేంద్ర ఉద్యోగులు, రాష్ట్ర ఉద్యోగులు ఈ రెండు దశాబ్దాలుగా ఉద్యమాన్ని చేస్తూ పాత పింఛను విధానం అమలు చేయాలని ఢిల్లీ స్థాయిలో రాష్ట్ర రాజధాని స్థాయిలో ఉద్యమాలు చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి ఆందోళనలు పట్టించుకోకుండా సీపీఎస్ ని మార్చి జీపీఎస్ అని యూ పి ఎస్ అని నామకరణం చేసి అదే సీపీఎస్ ని కొనసాగిస్తున్నారన్నారు. 16 రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని,ఆంధ్రప్రదేశ్ లో కూడా ఈ మెమో ప్రకారం ఉత్తర్వులు జారీ చేయాలని ఐకాస చైర్మన్ చోరగుడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## అందుబాటులో ఉన్న ఇసుక కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**భీమవరం,మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని వర్చువల్‌గా నిర్వహించి, జిల్లాలో ఇసుక నిలువులపై శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత లేకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయం చేసుకుని నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఇసుక కొరత రాకుండా ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు ఏడు నియోజక వర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇసుక నిల్వ కేంద్రాలను ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నిర్వహించడం జరుగుచున్నదని,ఇసుక అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్‌టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా గనులు శాఖ అధికారి జి.వెంకటేశ్వరరావు,డిపిఓ ఎం.రామనాథరెడ్డి, ఇన్చార్జి ఆర్డీవో డిఎస్ఎస్ నాయక్,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ, కమిటీ సభ్యులు, ఆర్డీవోలు, తహసిల్దారులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## 2న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన విజయవంతం చేయండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శిలు వినోద్ వర్మ ,గంగరాజు పిలుపు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** సారధ్యం యాత్రలో భాగంగా సెప్టెంబర్ 2న భీమవరం వస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శిలు కలిదిండి వినోద్ వర్మ,తోట గంగరాజు కోరారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం బిజెపి నాయకులు పరిశీలించారు.సుమారు 5వేల మంది సారధ్యం యాత్రలో పాల్గొంటారని, సెప్టెంబర్ 2 తేదీన ఉదయం చాయ్ పే చర్చ,ఉదయం 10 గంటలకు మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి ప్రారంభమై వెంకటరామ థియేటర్ రోడ్డు, ప్రకాశం చౌక్, అంబేద్కర్ సెంటర్ మీదుగా ఆనంద ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున నిర్వహించే శోభాయాత్రలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొంటారని అన్నారు. మధ్యాహ్నం ఆనంద ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా విస్తృతస్థాయి బిజెపి కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాధవ్ పాల్గొని ప్రసంగిస్తారని వినోద్ వర్మ తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుని పర్యటన ఏర్పాట్లను జిల్లా కార్యదర్శి ఆకుల లీలా కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు కే.సురేంద్ర,జిల్లా ఐటీ కన్వీనర్ షేక్ మొహద్దీన్ రాజ్, బిజెపి నాయకులు భూపతిరాజు సుబ్బరాజు తదితరులు పరిశీలించారు.

## కల్తీ పెట్రోల్ పోస్తున్నారంటూ ఆందోళన

**- బంక్ వద్ద వాహనదారులు ఆగ్రహం**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** కల్తీ పెట్రోల్‌తో వాహనాలు పాడైపోతున్నాయంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తులు చేశారు. బుట్టాయిగూడెంలోని శివాలయం సమీపంలో ఉన్న ఒక పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ పోస్తున్నారని వాహనదారులు ఆరోపించారు. మండలంలోని ముప్పునవారి గూడెం చుట్టుపక్కల గ్రామాల వాహనదారులు శుక్రవారం ఉదయం పెట్రోల్ పోయించుకుని కిలోమీటర్ దూరం వెళ్లేసరికి సుమారు 20 ద్విచక్ర వాహనాలు ఆగిపోయాయని ఆరోపించారు. గతంలో కూడ ఈ పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్ పోస్తున్నారంటు వాహనదారులు వాగ్వివాదానికి దిగారు. రెవెన్యూ అధికారులు శాంపిల్స్ తీసుకొని టెస్ట్ చేయడానికి పంపించారు. కల్తీ పెట్రోల్ విషయంలో అనేక విమర్శలు వస్తున్నప్పటికీ బంకు యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు వాపోయారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం బయట కల్తీ పెట్రోల్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. పెట్రోల్ బంక్ యాజమాన్యం తమ వాహనాలను బాగు చేయించాలని డిమాండ్ చేశారు.

## అన్నదానం పవిత్రమైనది
## : 'దేశం' ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు



**నరసాపురం, మేజర్ న్యూస్ :** భారతీయ సంస్కృతిలో అన్నదానానికి మించిన దానం లేదని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొత్తూరి రామాంజనేయరాజు (రామరాజు) అన్నారు.

శుక్రవారం స్థానిక చిన కనకదుర్గమ్మ (చిట్టితల్లి) ఆలయం వద్ద, హైదరాబాద్‌కు చెందిన హెచ్.ఆర్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకులు కొల్లాటి హేమంత్ రాజు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని రామరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ'అన్నిదానాల్లో అన్నదానం అత్యున్నతమైనది.ఈ కార్యక్రమం ఎంతోమంది పేదలకు, యాచకులకు ఉపయోగపడు తుందని, ప్రతి ఒక్కరూ సేవాభావంతో ఉండాలి' అని రామరాజు అన్నారు. సమాజంలో కొల్లాటి హేమంత్ రాజు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని పేర్కొన్నారు."ఈ పవిత్రమైన అన్నదాన కార్యక్రమంలో భాగస్వామి చేసినందుకు కృతజ్ఞతలు" అని తెలిపారు. కార్యక్రమంలో నాగిడి రాంబాబు,బాబీ,సూరి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి - సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**ఇరగవరం మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కత్తవపాడు టీడీపీ నాయకులు, కంతేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ అధ్యక్షులు ఘంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కత్తవపాడులో ఏర్పాటు చేసిన స్మార్ట్ కార్డు పంపిణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా పంపిణి విధానంలో అవకతవకలు తావులేకుండా స్మార్ట్ కార్డు విధానాన్ని ప్రవేశపెట్టిన ఘనత టీడీపీ దే అన్నారు. గత ప్రభుత్వం రేషన్ పంపిణిలో అవినీతికి పాల్పడి పేద బడుగులకు అందిచవలసిన నిత్యావసర సరుకులను కాజేసారన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణి చేసారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ ఇంటి ఆదినారాయణ,టీడీపీ, జనసేన నాయకులు బండి నాగబాబు, మట్టా శ్రీను, ఆకుల బాలశ్రీను, గంటా సత్యనారాయణ, బండి నాగయ్య, కంబాల రాధ,సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి






**– లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఆరేటి**

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** విద్యార్థులు మంచి గ్రేడ్‌తో ఉత్తీర్ణత సాధించడమే కాకుండా క్రీడల్లో రాణించాలని ఇంగ్లాండ్ రాజధాని లండన్ డిప్యూటీ మేయర్ ఆర్యన్ ఆరేటి కోరారు. భీమవరం మండలం తుందుర్రుకు చెందిన ఆయన శుక్రవారం పాలకొల్లులోని మాంటిస్సోరి హైస్కూల్లో విద్యార్థుల నుంచి ప్రసంగించారు. విద్యార్థులు విదేశాల్లో రాణించాలంటే చదువుతో పాటు ఒక విదేశీ భాష రావాలని కోరారు. కేవలం చదువు కుంటేనే ఉన్నత స్థాయికి రారని నైపుణ్యం ముఖ్యం అన్నారు.తాను విద్యతో పాటు టెన్నిస్ క్రీడాకారుడుగా వెళ్లి కోచింగ్‌లో సెటిల్ అయ్యానని చెప్పారు.అందరితో పరిచయాలు వలన రాజకీయాల్లో రాణించి డిప్యూటీ మేయర్ అయినట్లు చెప్పారు.

విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. విద్యార్థుల ప్రశ్నలు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఆయనకు హైస్కూల్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ, మాజీ ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు, పట్టణ పెద్దలు డా సంజయ్, పెనుమాక రామ్మోహన్,ఎన్వివిఎస్ పాపారావు నాయుడు,జక్కంపూడి కుమార్, సూరిబాబు,డిటిటిసిబాబు,శిడగం సతీష్ పాల్గొన్నారు. అర్యన్ ను ఘనంగా సత్కరించారు.

# సెప్టెంబరు నెల పించన్ల పంపిణీకి సర్వసన్నద్ధం

**– 2,61,221 మందికి రూ,113.36 కోట్లు విడుదల**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్.టి.ఆర్. భరోసా పింఛన్లను సెప్టెంబరు నెలలో 2,61,221మంది ఫించన్ దారులకు రూ.113.36 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. సెప్టెంబరు నెల పింఛన్లు చెల్లింపులపై శుక్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సెప్టెంబరు నెల పింఛను చెల్లింపులు సెప్టెంబరు 1వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు.అనివార్య కారణాలు వల్ల ఆరోజు పెన్షన్లు తీసుకొని వారికి సెప్టెంబరు 2వ తేదీన పంపిణీ చేయాలన్నారు. జిల్లాలో 5,275 మంది సచివాలయ,ఇతర ప్రభుత్వ సిబ్బందితో పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పింఛను పొందేందుకు పింఛను దారులు సచివాలయ సిబ్బంది ద్వారా వారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా ముందస్తు సమాచారం అందించాలన్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించే బాధ్యత



ఆయా యంపిడివోలుపై ఉందని అన్నారు.ఈ సమావేశం డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతి పదికన తాత్కాలిక రోడ్డు పున నిర్మాణ పనులు






**– దమ్మిడి డ్రైన్‌లో కిక్కెస తొలగింపు ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని**

**కలిదిండి/కైకలూరు,మేజర్ న్యూస్ :** కలిదిండి, కైకలూరు ప్రధాన రహదారిలో లాల్వ కాలువపై ఉన్న వంతెన గత ప్రభుత్వంలో కూలిపోగా ప్రత్యమ్నాయంగా తూములు పెట్టి రోడ్డు నిర్మించారు. ఇటీవల ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మొదలు పెట్టిన డ్రైన్లు, కాలువల ప్రక్షాళనలో భాగంగా లాల్వ కాలువ తూడు గుర్రపుడెక్క తొలగించగా నీటి ప్రవాహానికి లాల్వ కాలువపై నిర్మించిన తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోయింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ ప్రయాణికుల రాకపోకలు దృష్ట్యా ఆర్ అండ్ బి శాఖ అధికారులకు సమాచారం తెలుపగా యుద్ధ ప్రాతిపధికన తాత్కాలిక రోడ్డు పునః నిర్మించారు ఈసందర్భంగా కామినేని మాట్లాడుతు గత ప్రభుత్వ పాలకులు పడిపోయిన వంతెన కూడా నిర్మించలేని స్థితిలో పాలన చేసారు దూరదృష్టి లేకుండా డ్రైన్ పై తూములు పెట్టి రోడ్డు వేసి చేతులు దులుపుకున్నారు. వంతెన కూడా శాంక్షన్ చేయించుకోలేని స్థితిలో గత ప్రభుత్వ పాలకులు వున్నారు అని అన్నారు. ఈ ఒక్క చోటే కాకుండా నియోజకవర్గంలో పలు చోట్ల వంతెనల పరిస్థితి ఇలానే ఉంది అని తెలిపారు. కైకలూరు, గోపవరం మధ్య పుల్లవ డ్రైన్ పై ఉన్న వంతెన శిధిలావస్థకు చేరిందని నూతన వంతెన మంజూరు అయ్యిందని త్వరలోనే నూతన వంతెన నిర్మిస్తాం అని తెలిపారు మిగిలిన వంతెనలు కూడా త్వరలోనే నిర్మిస్తాం అని తెలిపారు. అనంతరం కాళ్ల పాలెం పంచాయితీ ఆరు తెగల పాడు గ్రామంలో దమ్మిడి డ్రైన్ అభివృద్ధి లేక కిక్కెరసా, గుర్రపు డెక్క ,తూడు భారీగా చేరడంతో నీటి ప్రవాహం తగ్గి కాళ్ల పాలెం, కొండూరు, రామవరం గ్రామాలు తరచూ ముంపునకు గురవుతున్నాయని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో దమ్మిడి డ్రైన్ కు మోక్షం కలిగించేలా డిసి చైర్మన్ నీటి సంఘ నాయకులు,డ్రైనేజీ అధికారులతో కలసి ప్రొక్లైన్ సాయంతో కిక్కేసా గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, నీటి సంఘండీసీలు,నాయకులుపాల్గొన్నారు.

# తెలుగు భాష మన తల్లి భాష





**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు భాష మన తల్లి భాష మన ఆచారాలను భావాలను అందంగా చూపించేది మన మాతృభాష. జీతం కోసం పరభాష జీవితం కోసం మన భాష అంటూ తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి డాక్టర్ సిస్టర్ సునీల రాణి తేట తెలుగులో వివరించారు. స్థానిక సెయింట్ థెరిసా మహిళా స్వయం ప్రతిపత్తి కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలలో కళాశాల ఉప ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ సునీల రాణి ప్రసంగించారు.తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారన్నారు. ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ గా కీర్తి పొందిన భాష మన తెలుగు భాష. శ్రీ కృష్ణదేవరాయలంతటి రాజు దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు గొప్పతనాన్ని పొగిడారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలకై పర భాషలెన్ని నేర్చుకున్నా మన మాతృ భాష తెలుగును మర్చిపోరాద న్నారు. ప్రతి ప్రాంతం మండలీకం ఆ ప్రాంత సంస్కృతిని గుర్తు చేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటిక,నృత్యాలు తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి.కార్యక్రమాన్ని ప్రధానా చార్యులు డాక్టర్ సిస్టర్ మెర్సీ ఆధ్వర్యంలో తెలుగు హిందీ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ వి మహాలక్ష్మి, అధ్యాపకులు వై అరుణ ఝాన్సీ రాణి,డాక్టర్ కే అరుణలు నిర్వహించారు. నిర్వాహకులను కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సిస్టర్ సుశీల, ఇతర అధ్యాపకులు అభినందించారు.

# ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా : ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు,మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నందు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాను సందర్శించారు. వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ఇలాంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సధ్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి నిర్వహించే జాబ్ మేళాలో మీ యొక్క ప్రతిభ చూపి మీకు తగిన కంపెనీలలో మంచి జాబ్ చెయ్యాలని అన్నారు. ఈరోజు నిర్వహించిన జాబ్ మేళాలో 13 కంపెనీలు పాల్గొనగా 154 మంది యువత హాజరయ్యారు. వారిలో 65 మంది యువత క్వాలిఫై అయినట్టు జిల్లా ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, నియోజకవర్గ టిడిపి కన్వినర్ వీరమల్లు నరసింహారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్య సభ సభ్యులు సుబ్బారెడ్డితో వైసిపి నేత మామిళ్ళపల్లి భేటీ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,రాజ్య సభ సభ్యులు వై వి సుబ్బారెడ్డిని శుక్రవారం తాడేపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైసిపి ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయ ప్రకాష్ (జెపి) మర్యాద పూర్వకంగా కలిశారు.నియోజకవర్గ పార్టీ కమిటీలు,బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమ వివరాలు,తదితర విషయాల పై ఆయనతో జెపి చర్చించారు.